
# పరాజితులు

ఇ. బాలగోపాల్




చిమ్మటి చీకటిని పారద్రోలాలని, స్టేషన్‌లో అక్కడక్కడా వెలుగుతోన్న లైట్లు విశ్వప్రయత్నం చేస్తున్నాయి.

పెట్టెలనిండా జనం క్రిక్కిరిసి వున్నారు. ఎక్కడా కాలు దూర్చడానికూడా సందు లేదు. మేము అదే రైల్లో ఎటు తిరిగి వెళ్ళి తీరాలి తప్పదు.... రేపు మా "రామం"కు యింటర్వ్యూవుంది. గబ గబా ఒక్కో కంపార్ట్‌మెంటూ గాలించసాగాం;

ఫలితం దక్కలేదు. ఉస్సూరంటూ ఆగి

---

*రైల్లో ఆడ పరిచయాలను పెంచుకొనడానికి మగవీరులు పడే పాట్లలో స్త్రీలముందు ప్రదర్శించే సాహసాల్లో దొంగల్ని వేటాడడం కూడా ఒకటి!*

---

పోయాం, "రిజర్వుడు" కంపార్ట్‌మెంటు ముందు.

"సీటు కావాలా సార్?" కిటికీలోంచి రెండు కళ్ళు ఆశగా అడిగాయి. అవు నన్నాను వెంటనే. సీటుకు మూడు రూపాయలడిగాడు.

స్టేషనలో అడుగు పెట్టడానికి టికెట్ కొనాలి. రైలు పెట్టెలోకి ఎక్కడానికి టికెట్ కొనాలి.... కూచోడానికి సీటూ కొనుక్కోవాలి!.... కొనగలిగే శక్తే వుండాలిగాని. బహుశా డబ్బుతో కొనలేని వస్తువంటూ లేదేమో! తప్పలేదు ఆరు రూపాయలూ వాడి దోసిట్లో పోసి లోనికి పోయి, సీట్ల నాక్రమించుకున్నాము. సిగరెట్ వెలిగించాను! కంపార్ట్‌మెంటంతా ఖాళీగా వుంది. లోన దీపాలు వెలగడం లేదు. బయటి వెలుతురు, మసక మసకగా లోనికి తొంగి చూస్తోంది. సీట్లమీద బార్లా చాపుకొని వొకళ్ళిద్దరు కలలు కంటున్నారు. మా ఎదుటి సీటు ఖాళీగా వుంది.

"ఇక్కడ ఎవ్వరూ లేరు కదండీ?"

తలెత్తి చూశాను. సిగరెట్ పొగల మధ్య ఆవిడ మెడలో కొట్టొచ్చినట్లు కన బడుతోంది రాళ్ళ నెక్లెస్!! (నువ్వా సీటు కొనుక్కునే వుంటావ్. కూచో అమ్మడూ.)

"యు కెన్ సిట్ హియర్!" అన్నాడు రామం.

ఆవిడ వెనక, పోర్టర్ సామాను దించ సాగాడు.

రింగులు రింగులుగా పొగ వొదుల్తూ, లెక్క పెట్టుకో సాగాను నేను.

ఏదో పీడకల వొచ్చినట్టుంది. ఉలిక్కి పడి కెవ్వున కేకేసింది రైలు. ఆవిడ చేతి లోంచి నోటు లాక్కుని, పోర్టరు దిగాడు. పోతూ, పోతూ కంపార్ట్‌మెంటు కున్న రిజర్వేషన్ స్లిప్ లాగేసి వెళ్ళిపోయాడు.

ఒక్క నిముషం పాటు బుర్ర గిర్రున తిరిగింది. ఆవిడ. సామాను సర్దలేక అవస్థ పడుతోంది.... నేనూ, రామం కూడబలు క్కొని సామానంతా సీట్ల కింద కుక్కేశాము.

"థాంక్సంటూ ఓ చిరునవ్వు పారేసిం దావిడ! వెంటనే జేబులోంచి దువ్వెన తీసి, తల దువ్వుకో సాగాడు, రామం!

అంతసేపూ ఆవిడకోసమే ఆగినట్లు రైలు నెమ్మదిగా కదిలింది.... క్రమంగా వేగం పుంజుకోసాగింది.

గుండెల నిండుగా పొగపీలుస్తూ,వదులు తుంటున్నాను. అదేమిటో వెధవది, మనకు సుఖాన్నిచ్చే ప్రతిదీ త్వరగా కరిగి పోతుంది. కిటికీలోంచి దూరంగా, కొండలు నల్లగా బారులుతీర్చి కాపలా కాస్తు న్నాయి. గుండెల మీద చేయివేసుకుని, ప్రకృతి "బే ఫికర్"గా నిదరోతోంది.

"మీరెంతవరకూ వస్తున్నారండీ?" సిగరెట్ బిట్‌ను బయటకు విసిరి ఆవిడ వంక తిరిగాను. ఇంతలోనే మా వాడు అందుకున్నాడు. "మద్రాసండీ. మీరు?"

"నేను కూడా మద్రాసేలెండి!" అందా విడ జడను ముందుకు లాక్కుంటూ.

"అంటే, మద్రాసు మీ నేటివ్ ప్లేసాండీ?" ఇహ వదలడు.

"కాదండీ మాది గుడివాడ-మద్రాసులో మా కజిన్ వున్నాడు- సెలవలకు వాడి దగ్గ రకు వెడుతున్నాను." కళ్ళు చించుకుంటూ





మొత్తం 78
గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 18 | 23 | 16 | 21 |
| 27 | 12 | 25 | 14 |
| 20 | 19 | 22 | 17 |
| 13 | 24 | 15 | 26 |

## ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

(అమ్మకము పెంచుట కొరకు పథకం)

మొదటి బహుమతి; మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి; పై మూడు అడ్డ వరుసలలో సరియైనది అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి; సోని సూపర్ డిలక్స్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు 250 లేదా ఎక్కువ ఎంట్రీదారులకు ధర; 270/-లో సగం ధర.

నిబంధనలు: 1. ఖాళీ కాగితముపై 18 నుండి 28 వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి ఎటుకూడినా మొత్తం 82 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డు సొల్యూషన్ మా కార్యాలయమునందుంచబడినది. అది ఎమ్. డి. చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు మా సీల్డు సొల్యూషన్‌తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేనియెడల మొదటి. రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందినవారు పోస్టేజి ప్యాకింగ్ ఇన్సూరెన్సు, లెదర్ కేస్ ఖర్చులు మొదలయినవి చెల్లించాలి. 5. మూడవ బహుమతి గెలుపొందిన వారికి నగదు బహుమతులుండవు. 6. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 7 లావాదేవీలు అలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే. 8. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి.

ముగింపు తేదీ : 24-10-77 ఫలితం : 28-10-77

MAYUR TRADERS (AJW-82) Jaiganj, ALIGARH-.

ఆవిడను చూస్తోండిపోయాను. శంఖం లాంటి మెడ! మసక వెలుతురులో మెరిసిపోతోన్న నెక్లెసు!! దాని ఖరీదు ఏ రెండు వేలో అయి వుండచ్చు. మళ్ళీ సిగరెట్ వెలిగించాను.... రామం కేసి చూశాను.... ఒంపు సొంపులు యింపుగావున్న ఆడది.. ఏకాంతంగా తటస్థపడితే మగవాడు మీమాంసలో పడిపోతాడు.

"ఏమండీ మీ రెప్పుడయినా హైద్రాబాద్ వచ్చారా?" అడీగాడు రామం.

"ఏం?"

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుంటేను...." ఎక్కడా చూసుండడు.. అదో స్టంటు! మాటలు పెంచుకోవాలన్న తాపత్రయం.

"నేను గుడివాడ వదిలి యింతవరకూ వెళ్ళలేదండి!" కిన్నెర కంఠం ఎలా వుంటుందో, విని చావలేదు కానీ ఆవిడ గొంతు వింటోంటే దాన్నే అంటారేమో అనిపించింది ఆ క్షణాన మాత్రం!

ఆవిడ వయసు అంచనా వేయసాగాను. బహుశ ఏ పద్దెనిమిదేళ్ళో వుంటాయి.... చక్రాల్లాంటి కళ్ళు చీకట్లో తమాషాగా మెరుస్తున్నాయి.

కిటికీలోంచి రివ్వున గాలి తెర జొరబడింది.

ఆవిడ కొంగు నిండుగా లాక్కుంది. నెక్లెస్ కనిపించడంలేదు. మా మధ్య కొన్ని క్షణాలు జోగసాగాయి.

"మీరేం చదువుతున్నారండీ?" రామం వూరుకోలేకపోతున్నాడు.

"నేను చదువుకోడంలేదండీ. చదువు చెబుతున్నాను." తల తిప్పి ఆవిడ కళ్ళలోకి చూశాను. వాట్ డజ్ షి మీన్?

"నేను ఉమెన్స్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నానండీ!" అందావిడ. నాకు నమ్మ శక్యం కావడంలేదు. అందుకే కాబోలు, ఆడదాని వయస్సు అంచనా వేయడం చాల కష్టమంటారు. రామం నాకేసి చూశాడు.... ఇహ నాకు తప్పలేదు.

"వీడి పేరు రామం.... ఎమ్. యస్.సి. చదివాడు. ఇంకో నెల రోజుల్లో స్టేట్స్‌కి వెడుతున్నాడు." మా వాడిని పరిచయం చేశాను.

"కంగ్రాట్స్!...." అందావిడ. మావాడి ఛాతీ మరో ఆరంగుళాలు పెరిగింది. మరి కొన్ని వివరాలడిగింది. రామం చెబుతున్నాడు.

నా గురించి చెప్పుకోడానికి నాలో ప్రత్యేకతంటూ ఏమీలేదు. అందుకే మవునంగా వుండిపోయాను.

"నాకు నమ్మ శక్యం కావడం లేదండీ, యింత చిన్న వయస్సులో మీరు లెక్చరరంటే.." అంటున్నాడు రామం. గర్వంగా నవ్వుతోంది ఆవిడ.

వెధవ కామెంట్లూ వీడూను....రైలాగింది వొక్క కుదుపుతో. వెంటనే రామం దిగి, మా యిద్దరికీ "కాఫీ" లిప్పించాడు. మరో చిన్న పటాలం ఎక్కింది మా పెట్టెలోకి. ఆవిడ పక్కన వయస్సు మళ్ళిన మరో నలుగురాడవాళ్ళు సర్దుకున్నారు.... మళ్ళీ కదిలింది రైలు, గమ్యంవైపు.

"మీ పేరు తెలుసుకోవచ్చునాండీ?" అడిగాడు రామం.

"నిరభ్యంతరంగా," అందావిడ, కానీ పేరేమిటో చెప్పలేదు.

స్త్రీ ఒక మహాకావ్యం!! భగవంతుడు ఎన్నో యుగాలు ఆలోచించి రచించాడు.. కాని, దాన్ని గురించి చెప్పడం ఆయన కూడా సాధ్యంకాదు.... ఆవిడ గురించి అంచనా వేసుకోసాగాను.



## తెల్ల మచ్చలు

మా వ్యక్తికో బూటి తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.

**తెల్ల వెంట్రుకలుండవు**

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేశరంజన్' ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN (S-5)
P.o. Katri Sarai (Gaya)

## ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్ వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ కంఠనాథ్ గారిమనుమడు శ్రీ కేశవ మోహన్ లాల్ చే(పేదవారికి)పంచి పెట్టబడుతున్నది.

ఈ మూలికను ఒక సన్యాసి శ్రీకంఠనాథ్‌కు ఇచ్చారు. 40 సంవత్సరాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వం పింఛను ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాసి ఆశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళ మీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది ఉబ్బసం రోగులు దీర్ఘకాల వ్యాధి పీడితులుకూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనం పొందారు. రోగులు ఈమూలిక కోసం ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

**శ్రీ కేశవ మోహన్ లాల్**
5. హరలాల్ దాస్ లేన్,
(బోరాణగన్ పార్క్) కలకత్తా-6.

"నా పేరు రత్న!"

"వాట్ ఎ బ్యూటిఫుల్ నేమ్. అందానికి తగ్గ పేరు." రామం గొణిగాడు. ఆవిడ విన్నట్లే వుంది.... గర్వంగా మరొక్కసారి నవ్వుతుంది. ఆడవాళ్ళు తృప్తిపడే క్షణాల్లో అదికూడా వొకటి!

ఆవలించాను! నిద్రొస్తోంది.

రామం మోచేత్తో పొడిచాడు. చూశాను. ఆవిడ చూడకుండా కిటికీపైపు కూచుంటా నని సైగ చేశాడు. లేచి ఇటు చతికిలబడ్డాను.

వాళ్ళిద్దరూ లోక్షాభి రామాయణంలో పడ్డారు.... వెనక్కు జారగిలబడ్డాను.... ఎల్లుండి మళ్ళీ ఆఫీసులో జాయిన్ కావాలి!

ముసురుకుంటోన్న ఆలోచనలను పారద్రోలి.... రెండు నిముషాలు భగవంతుడిని తలుచుకున్నాను. నిద్రలోకి జారిపోయాను.

చటుక్కున మెలకువ వచ్చింది.

ఓ వెయ్యిమంది ఎన్. సి. సి. బూట్లతో పరిగెడుతున్న చప్పుడు.. గుండె వేగంగా కొట్టుకోసాగింది.

"దొంగ" అరిచారెవరో ఓ మూల నుంచి.

"దొంగ, దొంగ, దొంగ" మరుక్షణం కంపార్టుమెంటులో హాహాకారాలు.

బయటనుంచి ఎవరైనా దురాక్రమణ చేస్తున్నారేమో భయపడ్డాను.

గబగబా వొంగి కిటికీ షట్టర్సు కిందికి దించేశాను.

చిమ్మ చీకటి! కేకలూ, ఆడవాళ్ళ ఏడుపులూ తప్ప ఏమీ అర్థం కావడంలేదు.

అగ్గిపుల్ల గీశాను.

"కొట్టండి, నరకండి వెధవను...." వోమూల గుంపు– అటు వెళ్ళి చూశాను.

పదహారేళ్ళ కుర్రవాడు!.... మొహానికి చేతులడ్డం పెట్టుకున్నాడు. అందరూ కలిసి వాడిని చావ బాదుతున్నారు.

"ఏం జరిగిందండీ?" అడిగాను.

"కనబడటం లేదండీ? దొంగ!" సగర్వంగా మీసాలు మెలిపెడుతూ అందో శాల్తి! "చూస్తారేమిటండీ, చావబాదండి వెధవను!" ముందూ, వెనకా చూడకుండా కొడుతున్నారు.

జనం అలిసిపోయారు. వాడి నోమూల కుదేశారు. మళ్ళీ అగ్గిపుల్ల గీశాను.

అమాయకమైన వాడి మొహం నా గుండెల్ని కదిల్చివేసింది..... మొహం దెబ్బలకు వాచిపోయి, జుట్టు బాగా రేగి వుంది.

వాడి ఖర్మ! ఏ పరిస్థితుల్లో వాడు దొంగగా మారాడో?

తలెత్తి నన్ను చూశాడువాడు, "సార్! మీరైనా నమ్మండి, నేను దొంగను కాదు



## బదిలీ

పొరుగూరికి బదిలీ ఐతే
బరబర ఈడ్చిన ట్రంకుపెట్టెలా
హృదయం క్షోభ పడింది;
ఇది జరిపేందుకు చేసింది కాదు.

—ఇస్మాయిల్

సార్! వాళ్ళకు చెప్పండి సార్!" వాడి కళ్ళు దీనంగా వేడుకుంటున్నాయి. దొంగ, ఎవరైనా తనను దొంగంటే....

"నోర్ముయ్!.... జ కొడక!" ఒకడు చాచి కాలితో తన్నాడు. మళ్ళీ వాడిని చితకదన్నడం మొదలెట్టారు. ఒక పెద్ద మనిషి యింతలో కలుగచేసుకున్నాడు. "ఒరేయ్!. చెప్పరా, నిజం చెప్పు!....దొంగతనం చేశానని వొప్పుకో....నిన్ను వదిలేస్తాం!"

నాకు నవ్వొచ్చింది దొంగతనం చేశానని వొప్పుకుంటే నిజంగా వాడిని వదిలేస్తారా!!

"అంత మెత్తగా అడిగితే వాడు చెబుతాడటండీ, మీరు తప్పుకోండి...." అంటూ వొకడు వాళ్ళను పక్కకు జరిపి, బెర్తుమీది కెక్కాడు కష్టపడి.

అందరమూ పైకి చూశాం!

పైనుంచి మోకాళ్ళ ముడిచి....ఆ అమాయకుడి మీదకు దూకాడు....కళ్ళు మూసుకున్నాను.

ఆక్రందన వినిపించింది–దొంగది కాదు!

దూకిన వాడిది: వాడి తల మరో బెర్తుకి కొట్టుకుంది. ఉక్రోషంతో ఆ కుర్రవాడి మాడు మీద కొట్టాడు. ముక్కులోంచి రక్తం కారసాగింది.

భగవాన్! ఈ మనుషుల మీద నీక్కసి వుంటే.... కనీసం దొంగగా మాత్రం పుట్టించకు. ఒక వేళ పుట్టించినా, పట్టుబడకుండా చేసి పుణ్యం కట్టుకో!!

ఆ కుర్రవాడికేసి చూశాను. ఇన్ని బాధలూ వాడు తట్టుకోగలుగుతున్నాడు కాని, వాడి కళ్ళలో మాత్రం కన్నీరు కారడంలేదు. అవి ఎప్పుడో ఇంకిపోయి వుంటాయి.

"సార్! నన్ను నమ్మండి నేను దొంగను కాదు.... అమ్మతోడు నన్ను కొట్టకండి." వాడి గుండెల్లోంచి వస్తోన్న మాటలు, రైలు చక్రాల హోరులో కలిసిపోతున్నాయి. వాడి మొండితనం చూసిన కొద్దీ, పెదమనుషులకు కోపం వస్తోంది.. మళ్ళీ కొట్టసాగారు. ఏదో చెయ్యాలని వుంది నాకు.. ఏమీ చేయలేకపోతున్నాను. నేను అశక్తుడిని!

రామంకేసి చూశాను 'రత్నావలోకనం'లో వాడు నిండుగా మునిగివున్నాడు. చేతులు నలుపుకున్నాను జనం మళ్ళీ అలిసిపోయి, వాడి చుట్టూ కూలబడ్డారు.

"వాడు పారిపోతాడేమోనండీ!" జనంలో అనుమానం రగిలింది.... ఒకడు చుట్టూ వెతికి తాడు తెచ్చాడు. వాడి కాళ్ళూ, చేతులూ వెనక్కు విరిచి కట్టేశారు. ఓ మూలకు తోశారు వాడిని....నిస్త్రాణగా కూలబడ్డాడు వాడు.

రైలు మాత్రం వీటన్నిటితో నిమిత్తం లేకుండా గమ్యంకేసి దూసుకుపోతోంది.

చర్చలు ప్రారంభమయ్యాయి "వీడినేం చేద్దాం?"

"ఏముంది, నాలుగూ చావబాది వచ్చే స్టేషన్‌లో పోలీసుల కప్పగించడమే" అందో ఖద్దరు శాల్తీ!

"పోలీసులకా? వాళ్ళేం చేస్తారండి! వాడి దగ్గర ఏమైనా వుంటే, నాలుగు తన్ని లాక్కుని వదిలేస్తారు. లాభం లేదండీ!" పెదవి విరిచాడు వో అనుభవజ్ఞుడు!!

"మీరు చెప్పింది నిజమేనండోయ్ మొన్ననేం జరిగిందంటే........" దీర్ఘం తీశాడు వొహడు.

"నువ్వుండవయ్యా!" నిద్రలోంచి లేచి కసురుకున్నాడు మరొకడు, "యిట్లా లాభం లేదండీ, జీవితంలో మళ్ళీ దొంగతనం చేయకుండా పాఠం నేర్పాలి!" వాడి నోట్లోంచి వచ్చిన వాసన కంపార్ట్‌మెం

(26వ పేజి చూడండి)




అలసట చెందిన మీ అందాలకు
సేదతీర్చి సొగసు కూర్చుటకు-
నాగార్జున టాయిలెట్ పౌడర్

REGD.
SEALED PACKING
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs.: SEENU & CO., MADRAS-21

మీరు నిరుద్యోగులా?

మీ సమస్యకు తక్షణ పరిష్కారం నాయుడు సేవింగ్స్.

మా స్కీములో మీరు చేర్చవలసిన కనీస మెంబర్లు 5 గురు మాత్రమే!

నెలకు రు. 1000/- నుండి రు. 2000/- వరకు ఆర్జించవచ్చును.
మెంబరుకు వచ్చిన బహుమతులపై 3% కమీషను లభించును.
మా స్కీములో ఏజంటు కొరకు రు. 15,00,000 కమీషనుగా కేటాయించబడినది.
అంతే కాకుండా...........
ఏజంటుకు రాలీస్ సైకిల్సు, సువేగా మోపెడ్‌లు, విజయ్ డీలక్సు స్కూటర్లు ఉచితముగా ఇవ్వబడును.

"చందు గ్రూప్"లో బ్యాంక్ గ్యారంటి సౌకర్యం గలదు.

ఏజన్సీలు అతి పరిమితము!

ఈ రోజే మీ ఏరియాలో ఏజన్సీ, ఏజన్సీ ఆఫీసులకై దరఖాస్తు చేయండి.

మీ ప్రాంతీయ పొదుపు సంస్థ

నాయుడు సేవింగ్స్ [ప్రై] లిమిటెడ్.,

మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-530001.

* ఆకర్షణీయమైన కమీషన్‌లపై ఏజన్సీలు కోరబడుచున్నవి.
* ఇది ఒక ప్రకటన మాత్రమే!

# పరాజితులు

[23వ పేజీ తరువాయి]

టంతా అలుముకుంది. దానికి తట్టుకునేప్పటికి కాస్త టైం పట్టింది జనానికి.

"సో వాట్ టు డూ?" వాపోయాడు మరో అంగ్రేజీవాలా! అందరూ సీరియస్‌గా ఆలోచించసాగారు. వెనక నుంచి ఒక బుద్ధిమంతుడు. దూసుకొచ్చాడు, "ఒక పని చేద్దామండి, రైల్లోంచి కిందకు తోసేద్దాం వెధవని.. మళ్ళీ దొంగతనం చేయకుండా...." (అలా చేస్తే - నువ్వు దొంగతనం మళ్ళీ చేయమన్నా, చేయడానికి వాడు బ్రతికుంటేగా?)

"కరెక్టండి. తోసేద్దాం..జ కొడుకును" చేతులు సవరించుకుంటూ వో ధీ శా లి లేచాడు. నాగుండె గుభిల్లు మంది, నిజంగా వాడిని తోసేస్తారేమో?....

బావురుమని పొర్లాడాడు వాడు. "సార్! అంతపని చేయకండి సార్!....మీయిష్టం వచ్చినట్లు కొట్టండి....అంతేకాని రైల్లోంచి తోసేస్తే నేను చచ్చిపోతాను. మా అమ్మా, చెల్లీ దిక్కులేని వాళ్ళయిపోతారు....సార్! మీ కాళ్ళు పట్టుకుంటాను- నన్ను కొట్టండి సార్!"

నా కళ్ళవెంట నీళ్ళు వచ్చాయి.

వాడి గోడు ఎవరూ వినిపించుకోవడం లేదు.

వీళ్ళ ఆవేశం చూస్తోంటే నిజంగా వాడిని తోసేటట్టే వున్నారు ఏం చేయాలి?

"రామం!" అప్రయత్నంగా అరిచాను. గబుక్కున వాడి దగ్గరకు వెళ్ళాను. "చూడ్రా. ఆ పసివాడిని చూడు....వాడిని రైల్లోంచి కిందకు తోసేస్తారట్రా....వద్దని చెప్పరా .... వెళ్ళి ఆపరా" బ్రతిమాలసాగాను.

"అవునండీ పాపం! వెళ్ళి వాడిని వదిలించండి" అంది రత్న, ఒళ్ళు విరుచుకుంటూ.

ఆ ఒంపుల్లోంచి బయటపడ్డాడు రామం. లేచి తానూ ఒళ్ళు విరుచుకున్నాడు.

మా రామంలో ఓ గొప్పతనం వుంది. ఏదైనా చేయాలనుకుంటే మాత్రం ఎటు తిరిగీ చేసి తీర్తాడు. వాడి దగ్గరకు వెళ్ళాం! చేతులు విడిపించుకోవాలని ప్రయత్నిస్తూ ప్రతి ఒక్కడినీ వేడుకుంటున్నాడు వాడు. కానీ ఎవ్వరూ జాలి తలచడంలేదు.... వాడి గొంతు జీరపోయింది.

"సార్! గొంతెండిపోయింది. కాసిని మంచి నీళ్ళు తాగుతాను కట్లు విప్పండి సార్!" వేడుకుంటున్నాడు వాడు.

రామం వాటర్ బాటిల్ అందుకున్నాడు.



ఛత్రపతి శివాజీ

ఫొటో వి. ఆర్. ప్రసాద్, ఏలూరు

వాడి చేతుల కట్లు విప్పాడు. ఎండిపోయిన పెదవులమీద, చారలు కట్టిన రక్తం మరకలను వాడు నాలుకతో తడుపుకోసాగాడు.

"ఏరా నువ్వు దొంగతనం చేశావా?" రామం సూటిగా అడిగాడు.

"మీ తోడు సార్! నేనే పాపమూ ఎరుగను. నన్ను నమ్మండి" వాడి కంఠంలో నిజాయితీ ధ్వనించింది.

"మళ్ళీ అదేమాట! దొంగ రాస్కెల్!" మరో చెయ్యి విసురుగా రాబోయింది, కాని రామం అడ్డుకున్నాడు, "జాగ్రత్త వీడి మీద చేయి పడిందా, ఎముకలు విరిచేస్తాను" వాడి పర్సనాలిటీని చూసి జనం కాస్త వెనక్కు తగ్గారు.

"ఎక్కడికిరా పోతున్నావ్?"

"మద్రాసుకు సార్! ఏదైనా పనిదొరుకుతుందేమోనని........ మా అమ్మను నేనే పోషించాలి.... చెల్లెలి పెళ్ళికూడా నేనే చెయ్యాలి సార్!" చెప్పుకుపోతున్నాడు.

పిడికెడు గుండెలో కడివెడు ఆశలు!!

నిట్టూర్చాను భారంగా!

ఏదో స్టేషన్ కాబోలు. రైలు వేగం తగ్గింది. రామం వాడిని పైకి లేవదీశాడు.

"వాడిని వదిలిపెడుతున్నారా? వీల్లేదండి" అంటూ ముందుకొచ్చాడు అంగ్రేజీవాలా.

రామం వొక్క క్షణం ఆలోచించాడు.

"వదిలి పెట్టక? పోలీసులకప్పజెప్పామనుకోండి. మనందర్నీ సాక్షులుగా వేసుకొని. సవాలక్ష ప్రశ్నలూ వేసి..అదో పెద్ద న్యూసెన్సు!.... అది కాదండి, వాడు దొంగే అనుకోండి. మరి అంతగా చితకబాదమన్నది ఏ వెధవండీ? వాడ్ని చూడండి ఇంకాసేపట్లో 'హరీ'మనేటట్లున్నాడు. వాడికేదన్నా అయితే మాత్రం మిమ్మల్నందరినీ బొక్కలోకి తోస్తారు. అది మాత్రం నిజం! ఆఁ." ఆవేశంలో చెప్పుకుపోతున్నాడు.

మళ్ళీ ఎవరైనా మాట్లాడితే వొట్టు!

వాడి కాళ్ళకున్న కట్లు లాగేసి, తలుపు దగ్గరకు వెళ్ళాం! రైలాగింది....దిగాడు వాడు. రెండు చేతులూ జోడించాడు.

అడుగులో అడుగు వేసుకుంటూ, అనంత విశ్వంలో కలిసిపోయాడు వాడు.

తెల్లవారవస్తోంది....రైలు కదిలింది.

"థాంక్ యూ వెరీమచ్ రామూ!" అన్నాను.

నవ్వాడు వాడు. నిండుగా. ఒక మంచి పని చేశానన్న తృప్తి కలిగింది నాకు.

"నేను దొంగను కాదు సార్!" వాడి మాటలు నా చెవుల్లో గింగురుమంటున్నాయి. రామం తన సీట్లో కూచున్నాడు. సిగరెట్ వెలిగించాను!.. ఇంతకీ వాడు దొంగతనం ఏం చేశాడు? అడిగాను ఖద్దరువాలాను.

"అబ్బే నాకేం తెలీదండీ!" అంటూ తల తిప్పుకున్నాడు.

అంగ్రేజీవాలా నడిగాను. "అదుగో ఆయన దొంగంటే నేనూ అన్నాను" అన్నాడు వోమూల జోగుతున్నాయన్ని చూపించి.

అతని దగ్గరకు వెళ్ళాను. "దొంగని కేకలేసింది మీరేనటకదా? ఏం దొంగతనం జరిగిందండీ? మీ తాలూకు వస్తువులేమైనా పోయాయా?"

అడ్డంగా తల తిప్పాడు. తరచి తరచి అడిగాను.

జరిగింది యిది. ఆయన నిద్ర పోతు న్నాడు. ఎవరిదో చెయ్యి ఆయన మీద పడింది. ఉలిక్కిపడి లేచి, గాభరాగా అరిచాడు. అందరూ భయపడి అరవడం మొదలుపెట్టారు. ఎవరో పుణ్యాత్ముడు అగ్గిపుల్ల గీశాడు. కంపార్ట్‌మెంట్‌లో ఓ మూల బితుకు బితుకు మంటూ ఆ కుర్రవాడు కనిపించాడు- అంతే చితక బాదారు!! ఎవ్వరూ ఏమీ పోగొట్టుకోలేదు. వాడు దొంగతనం చేస్తుండగా ఎవరూ చూడలేదు.

మరి నా చేతిలో గన్ కనుక వుంటే ఆ క్షణాన వరసబెట్టి అందరినీ కాల్చిపారేసి వుందును డర్టీ బగ్గర్స్!!

వెళ్ళి నా సీట్లో చతికిలబడ్డాను.

వేసుకున్న హాఫ్‌మూ విప్పేశాను. నిద్ర ఎప్పుడో ఎగిరిపోయింది.

వెనక్కు జారగిలబడి తాపీగా సిగరెట్ పీల్చాను.... మనస్సంతా అల్లకల్లోలంగా వుంది.

అటూ ఇటూ చూశాను, ఎవరి గొడవలో వాళ్ళున్నారు. నెమ్మదిగా లేచి డోర్ దగ్గర నిలబడి బయటకు చూశాను.

కంట్లో రవ్వపడింది! స్టేషన్ తొందరగా వచ్చేస్తే బాగుండును!

వెనక నుంచి ఆడవాళ్ళ గొంతులు గట్టిగా వినబడుతున్నాయి.... "నా నెక్లెస్ పోయిందండీ!" అది "రత్న" గొంతు!

"వెతకండి, యిక్కడే పడుంటుంది." అంటున్నాడు రామం. నేనూ వెళ్ళి అటూ యిటూ వెతికాను. ఏమీ లాభం లేకపోయింది. అందరూ సానుభూతి చూపిస్తున్నారు.

"దాని ఖరీదెంతండీ?" అడిగిందో వడుచు.

"ఎంత లేదన్నా, రెండు వేలన్నా వుంటుంది" అన్నాను రత్నకేసి వోరగా చూస్తూ.

అంతా గలాభాగా వుంది. ఎవరికి తోచింది వాళ్ళు చెబుతున్నారు.

"అసలు ప్రయాణంలో నగలు పెట్టుకో కూడదండీ, నేనందుకే అన్నీ పెట్టెలో పెట్టుకుంటాను" అందో వయసు మళ్ళిన విడ, వొడిలోని పెట్టెను గట్టిగా పట్టుకుంటూ.

"వాడే కొట్టేసి వుంటాడండీ, అనవసరంగా వాడిని వదిలిపెట్టారు." కొందరు రామాన్ని ఎత్తి పొడుస్తున్నారు. చీకట్లు క్రమంగా తొలగిపోసాగాయి. తొలి వెలుగు నలువైపులా ఆకాశాన్ని అలుకుతోంది.

లేచి టాయ్‌లెట్ రూంలోకి వెళ్ళాను. మళ్ళీ డోర్ దగ్గరే నిలబడ్డాను. రామం నా ప్రక్కన చేరాడు.

తను పక్కనుండగానే ఆవిడ నెక్లెస్ పోయిందని తెగబాధ పడిపోతున్నాడు.

నాకు తెగ చిరాకేసింది. "పోతే పోయిందిలేరా వెధవ నెక్లెసు! అయినా ఆవిడ నెక్లెసు పోతే మధ్యలో నీకెందుకురా బాధ?"

కాస్సేపాగి అన్నాడు రామం, "ఐ లవ్ హర్!"

ఘొల్లుమని నవ్వాను, నవ్వు నాపుకోలేకపోయాను. గట్టిగా నాలుగ్గంటలు ఆవిడ మొహం చూసి వుండడు. కళ్ళూ కళ్ళూ కలుసుకుంటే చాలు, ప్రేమలు పుట్టేస్తున్నాయ్ ఈ కాలంలో! (ఫామిలీ ప్లానింగ్ వాళ్ళు ఏదైనా చేస్తే బాగుండును మరి.) బస్ స్టాండ్లలో, గుళ్ళలో, తెల్లవారి మిల్క్ బూత్ ముందు క్యూల్లల్లో పాచి మొహాల్లో – ప్రేమలు కుక్కగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి! ఆనాటి లైలామజ్నూలు కానీ, పార్వతీ దేవదాసులు కాని మరొక్కసారి పుట్టగలిగితే – ఈ లవ్వుల్ని చూసి పుటుక్కున మళ్ళీ ఛస్తారు!

ఏమైనా అంటే రామం ఏడ్చేస్తాడు, అందుకే మౌనంగా వుండిపోయాను.

బాగా తెల్లవారిపోయింది.

రెండు వైపులా యిళ్ళూ గట్రా కనిపిస్తున్నాయి. మరో కాసేపట్లో మద్రాసు వచ్చేసింది.

చకచకా సామాన్లు సర్దేశాం! రామం రత్నకు సాయం చేశాడు.

"అమ్మయ్య" అంటూ ఆగింది రైలు.

వెతుక్కుంటూ వచ్చాడు ఆవిడ కజిన్!

మాట మాత్రం చెప్పకుండా దిగి వెళ్ళిపోతూన్న 'రత్న'ను దిగాలుగా చూస్తోండిపోయాడు రామం.

వాడి వాలకం చూస్తోంటే నవ్వొచ్చింది నాకు.

కంపెనీకోసం స్నేహం చేసిందావిడ!

స్నేహంకోసం కంపెనీ యిచ్చాడు వీడు!! అందుకే కాబోలు అంటారు ఆడవాళ్ళను అర్థం చేసుకోడం చాల కష్టమని.

"ఛీర్ అప్ మై బాయ్! ప్రయాణాల్లో పరిచయాలు గమ్యం చేరగానే మర్చిపోవాలి" అంటూ వాడి భుజం తట్టాను.

దిగి నాలుగడుగులు వేశాం. మొహం కడుక్కు వస్తానని వెళ్ళాడు రామం.

ప్లాట్‌ఫారమంతా గందరగోళంగా వుంది.

సామాను ఓ మూల పడేసి, పక్కనే వున్న స్తంభాన్ని ఆనుకున్నాను. ఆఖరి సిగరెట్ వెలిగించి, ఖాళీ పెట్టెను రివ్వున విసిరికొట్టాను.

నిండుగా పొగ పీల్చాను. దూరంగా రత్న, వాళ్ళ కజిన్ వస్తూ కనిపించారు. మరో నిముషంలో నన్ను దాటుకుని ముందుకు కదిలారు వాళ్ళు!

వాళ్ళ కజిన్ గొంతు వినిపిస్తోంది. "మరీ అంత బాధపడటం దేనికమ్మా? వెధవది రోల్డ్‌గోల్డ్ నెక్లేసేగా, పోతే పోయిందిలే మరొకటి కొనుక్కోవచ్చు."

బుర్ర తిరిగింది గిర్రున.

జుట్టు పీక్కున్నాను పళ్ళు కొరుక్కున్నాను, నాలుక చురుక్కుమంది.

అటూ ఇటూ చూశాను, ఎవరి గొడవల్లో వాళ్ళున్నారు.

ఎడంకాలి బూటుతో, కుడికాలు బూటు వదులు చేశాను.

నెక్లెసు తొంగి చూసింది.

తీసి పట్టాలమీదకు విసిరికొట్టాను కసిగా!!

★

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ యస్య నాస్తి స్వయం ప్రజ్ఞా। శాస్త్రం తస్య కరోతి కిం।
లోచనాభ్యాం విహీనస్య। దర్పణః కిం కరిష్యతి॥

స్వయంగా ప్రజ్ఞ లేనివానికి శాస్త్రంవలన ప్రయోజనం ఏమీ వుండదు. కండ్లు లేనివానికి అద్దం వలన లాభమేమి?

కంఠస్థం చేయాలి

డిక్షనరీలు
ఇంగ్లీషు-తెలుగు(హాండీ) 3·30
ఇంగ్లీషు-ఇంగ్లీషు(పాకెట్) 2·50
తెలుగు-ఇంగ్లీషు
మీడియం డిక్షనరీ.......3·50
హాండీ డిక్షనరీ............2·25
అన్నిపుస్తకముల షాపులలోను, రైల్వే బుక్‌స్టాల్సునందు లభించును.
పుస్తకముల వెల మనియార్డరు చేసిన పోస్టల్ చార్జీలు
VPP ద్వారా పెట్టబడును
న్యూ స్టూడెంట్సు బుక్ సెంటర్
ఏలూరు రోడ్డు.. విజయవాడ 2. ఫోన్: 74677 62222